విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 6 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## ప్రమాదాలను అరికట్టేందుకు
### రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయానికి సిద్ధం



**నిబంధనలకు నీళ్లొదిలే వాహనదారులకు కళ్లెం**

**మన వార్త** సంచలన నిర్ణయాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ రోడ్డుపై నిబంధనలకు నీళ్లొదిలి రయ్యిమంటూ దూసుకెళ్తున్న వాహనదారులకు కళ్లెం వేసేందుకు సిద్ధమైంది.తెలంగాణలో రోజూ ఎక్కడో ఓ దగ్గర భారీ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది ప్రాణాలు వదిలేస్తున్నారు. ఈ ప్రమాదాలకు కారణం అతివేగమో, నిర్లక్ష్యమో, నిబంధనలు పాటించకపోవటమో కారణం ఏదైనా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది.

## సైబర్ నేరగాలతో జాగ్రత్త...




నకిలీ గ్రూపులు, యాప్‌ల ద్వారా ఎంచుకున్న బాధితులకు మొదట ఒక లింక్‌ను పంపి, లేదా కాల్ చేసి మాట్లాడతారు. కొన్నిసార్లు బాధితులే ఆసక్తితో ఇంటర్నెట్‌లో వెదికినప్పుడు మోసగాళ్లు తగులుతారు. ఆపై వారిని మోసపూరిత వాట్సాప్ గ్రూప్‌లోకి చేరుస్తారు. షేర్లు, పెట్టుబడుల గురించి 15 రోజుల పాటు శిక్షణ అంటూ ఏవో మెసేజ్‌లు పోస్ట్ చేస్తూ ఉంటారు.తరువాత యాప్ లింక్ పంపించి డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుబడి పెట్టవచ్చునని సలహా ఇస్తారు. వంచకులు తీయని మాటలతో పెద్దమొత్తంలో పెట్టుబడులు లాగేస్తారు. కొన్నిసార్లు పెట్టుబడి డబ్బులో 10 శాతం నగదు లాభం పేరుతో బ్యాంక్ అకౌంట్‌కు జమచేసి ఊరిస్తారు. ఆ డబ్బు కూడా యాప్‌లో మాత్రమే కనిపిస్తుంది. డ్రా చేయడానికి ఆస్కారం ఉండదు.పెట్టుబడి ఇక చాలు, విత్‌డ్రా చేసుకుందాం అనుకుంటే యాప్ బ్లాక్ అవుతుంది. మోసగాళ్లకు కాల్ చేసి డబ్బు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేయగానే ఫోన్లు స్విచాఫ్ చేసుకుంటారు. సిలికాన్ సిటీలో ఇలాంటి ముఠాలకు చిక్కి కోట్లాది రూపాయలు పోగొట్టుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

## పవన్ కళ్యాణ్ వారాహి దీక్ష విరమణ..





**మన వార్త** సంక్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష...వారాహి అమ్మవారి ఆరాధన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోష కాలాన వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ దీక్షాబద్ధులైన పవన్ కల్యాణ్ వారాహి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏక హారతితో పాటు నక్షత్ర హారతులు అమ్మవారికి సమర్పించారు. చివరిగా హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణం అయింది.వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజాక్రతువు పూర్తి చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఇకపై పవన్ కల్యాణ్ చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచారరీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికార కార్యకలాపాలను కొనసాగిస్తూనే శుభతిథుల్లో మాత్రం దీక్షా వస్త్రాలు ధరిస్తారు.

## విద్యుత్ సంస్థలకు ఆర్బీఐ కీలక ఆదేశాలు




హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణ విద్యుత్ వినియోగ సంస్థలు కీలక ప్రకటన చేశాయి. నెలవారీ విద్యుత్ బిల్లులను తమ అధికారిక వెబ్‌సైట్, యాప్‌లపై మాత్రమే చెల్లించాలని సూచించాయి. ఈ మేరకు అన్ని చెల్లింపు గేట్‌వేలు, బ్యాంకుల ద్వారా చెల్లింపులను జులై 1 నుంచి నిలిపివేసినట్టు ప్రకటించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దీంతో ఇకపై తెలంగాణ విద్యుత్ వినియోగదారులు ఫోన్‌పే, పేటీఎం, అమెజాన్‌పే, గూగుల్ వంటి చెల్లింపు గేట్‌వేల ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించడం సాధ్యపడదు. కాగా యూపీఐ యాప్‌ల ద్వారా కరెంట్ బిల్లుల చెల్లింపు పట్టణ ప్రాంతాల్లో గణనీయంగా ఉందని, కొన్నేళ్లుగా తమ నెలవారీ కరెంట్ బిల్లులను చెల్లించేందుకు వినియోగదారులు చెల్లింపు గేట్‌వేలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు చెప్పారు. కాగా సోషల్ మీడియా వేదికగా చేసిన ఈ ప్రకటనపై పలువురు వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కఠినమైన నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. 'డిజిటల్ ఇండియా' లక్ష్యంలో ఒక అడుగు వెనక్కి వేశారంటూ పలువురు వినియోగదారులు వ్యాఖ్యానించారు. ఐఫోన్ వినియోగదారులకు కరెంట్ బిల్లుల చెల్లింపునకు ఒక్క యాప్ కూడా అందుబాటులో లేదని పలువురు యూజర్లు పేర్కొన్నారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఏదేమైనా అనుకున్న టార్గెట్ రీచ్ కావాలి



హైదరాబాద్ **మన వార్త** : 80 టార్గెట్ గా పెట్టుకుని వీలైనంత త్వరగా టార్గెట్ ఫినిష్ చేయాలని హస్తం నేతలు కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య కనీసం 80కి చేరాలని డిసైడ్ అయ్యారు. మొన్నటి వరకు ఎవరిని చేర్చుకుంటే ఏం అవుతుందో అని భయపడ్డ రేవంత్, హై కమాండ్ గ్రీన్ సిగ్నల్‌తో తన దూకుడు పెంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేస్తోందని అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారట. రాష్ట్ర పరిస్థితులను రేవంత్ మొన్న ఢిల్లీ పెద్దలకు తెలిపినట్టు సమాచారం. ఏదేమైనా అనుకున్న టార్గెట్ రీచ్ కావాలని, ఎవరు అడ్డు చెప్పినా తాము చూసుకుంటామని హై కమాండ్ చెప్పడంతో రేవంత్ తన బాధ్యతను కంప్లీట్ చేసే పనిపై పూర్తి దృష్టి పెట్టారు.లోకల్ బాడీ ఎన్నికల కోసం పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రభుత్వ సుస్థిరతను కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలను ఢిల్లీ టూర్ లో రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి తెలియచేశారట.ఇక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో తమతో కలిసి వస్తామని గతంలో చెప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో టచ్ లోకి వెళ్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా సాధించకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకునే ఆలోచనలో పడ్డట్టు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తెచ్చేందుకు బీజేపీ సైతం ప్రయత్నాలు మొదలు పెట్టింది. దీంతో ఎమ్మెల్యేలను బీజేపీలోకి వెళ్లకుండా కట్టడి చేయడం, తమతో కలుపుకుపోవడం వెంటనే జరగాలని హస్తం నేతలు భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందగా, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యా బలం 65 కి పెరిగింది. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు విడతల వారీగా కాంగ్రెస్ గూటికి చేరారు.

# భారత ఆటగాళ్ల
## విజయోత్సవ పరేడ్



**విరాట్ కోహ్లీ భావోద్వేగ ప్రసంగం...**

**మన వార్త** ముంబైలో టీమిండియాకు ఘనస్వాగతం లభించింది. అక్కడి నుంచి బస్ ఎక్కి మెరైన్‌డ్రైవ్‌కు చేరుకోగా, ప్రపంచ విజేతగా నిలిచిన భారత జట్టుకు స్వాగతం పలికేందుకు అప్పటికే వేలాది మంది జనం తరలివచ్చారు. నారిమన్ పాయింట్ నుంచి, భారత ఆటగాళ్లందరూ ఓపెన్ బస్సులో ఎక్కి విజయోత్సవ పరేడ్‌ను ప్రారంభించారు. ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కూడా అభిమానుల శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ క్రమంలో విరాట్ కోహ్లి టీమిండియా చారిత్రాత్మక విజయానికి జస్ప్రీత్ బుమ్రాకు ఎంతో క్రెడిట్ ఇచ్చాడు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ చిరస్మరణీయమని రోహిత్ శర్మ అభివర్ణించారు. బీసీసీఐ చైర్మన్ రోజర్ బిన్నీ, సెక్రటరీ జై షా రూ.125 కోట్ల చెక్కును టీమ్ ఇండియాకు అందజేయడంతో ఈ మొత్తం కార్యక్రమం ముగిసింది. రోహిత్ శర్మ- ఈ ట్రోఫీ మన కోసం కాదు దేశప్రజలందరికీ. ఉదయం పీఎం మోడీని కలవడం చాలా గౌరవంగా భావించాను. క్రీడల పట్ల ఆయనకు ఎంతో అవగాహన ఉంది. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో డేవిడ్ మిల్లర్ భారీ షాట్ ఆడగానే.. గాలి బలంగా వీయడంతో సిక్సర్ అవుతుందని అనుకున్నా.. అదంతా విధి రాసి ఉంది. చివర్లో సూర్యకుమార్ యాదవ్ పట్టిన క్యాచ్ అద్భుతంగా ఉంది. ఈ టీం మొత్తానికి నేను గర్వపడుతున్నాను. విరాట్ కోహ్లీ- రోహిత్ శర్మ, నేను చాలా కాలంగా ఈ ఫీట్ సాధించాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచకప్ గెలవాలన్నదే మా కల. మేం గత 15 సంవత్సరాలుగా కలిసి ఆడుతున్నాం, రోహిత్ ఇంత ఉద్వేగానికి లోనవడం బహుశా ఇదే మొదటిసారి. రోహిత్ ఏడుస్తున్నాడు, నేను ఏడ్చేశా, మేమిద్దరం ఒకరినొకరు కౌగిలించుకున్నాం. ఈ రోజును ఎప్పటికీ మర్చిపోలేం. జస్ప్రీత్ బుమ్రా వంటి బౌలర్లు మనకు దొరకరు. అతను ప్రపంచంలోని ఎనిమిదో అద్భుతం అంటూ చెప్పుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్- ప్రజల ఈ ప్రేమను నేను చాలా మిస్ అవుతాను. ఈరోజు వీధుల్లో చూసిన దృశ్యం ఎప్పటికీ మర్చిపోలేను. జస్ప్రీత్ బుమ్రా- నేను ఈ రోజు చూసింది, నేను ఇంతకు ముందు ఇలాంటివి చూడలేదు. ప్రస్తుతం పదవీ విరమణ చేయాలనే కోరిక నాకు లేదు. నా రిటైర్మెంట్ ఇంకా చాలా దూరంలో ఉంది. ఇది ప్రారంభం మాత్రమే.

## కవితకు మరోసారి తీవ్ర నిరాశే



ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్టును అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది.ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి.కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం



**చందుర్తి మండల్, జూలై 05బీ (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆరు సంవత్సరాలు విధులు నిర్వర్తించి గంభీరావుపేట మండలానికి బదిలీపొందిన అక్కపల్లి యాదగిరి ని శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు కవిత– ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతి, శ్రీలత, అమృత లాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గోదావరి, శ్యామల, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన గ్రోమోర్ సెంటర్ లో చోరీ



**శంకరపట్నం,జూలై 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
కేశవపట్నం మనగ్రోమోర్ సెంటర్ లో గురువారం రాత్రి చోరీ జరిగిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే,, కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం మన గ్రోవెూర్ సెంటర్లో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దోపిడికి పాల్పడ్డారు. షెట్టర్ తాళాలు పగలగొట్టి సెంటర్లోకి ప్రవేశించిన దొంగలు లాకర్ ను సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకెల్లారు. ఇనుప రాడ్లు సుత్తెలు ఉపయోగించి లాకర్ ను ధ్వంసం చేసి అందులో ఉన్న రూ,,40వేల నగదును, సుమారు రూ,,50 వేలు విలువ చేసే విలువైన ఫెస్టిసైడ్స్ మందులు దోసుకెల్లారు. మొత్తం కలిపి లాకర్ ఖరీదుతో ఒక లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని పోలీసులకు పిర్యాదు చేసినట్లు బ్రాంచి మేనేజర్ రాయిని సతీష్ తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం అధికారి శ్రీధర్ వేలి ముద్రలు సేకరించారు. ఆయన వెంట కానిస్టేబుల్ రాంచందర్, హోమ్ గార్డ్ సదానందం తదితరులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..




**జమ్మికుంట, జూలై 05(మన వార్త ప్రతినిధి):**
విద్యార్థి సంఘాల నాయకులనుపోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఉద్యోగాల క్యాలండర్ విడుదల చేయాలని,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి బయలుదేరిన విద్యార్థి సంఘాల నాయకులను జమ్మికుంట పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడమే కాకుండా ఉ ద్యోగాలు రాని నిరుద్యోగులు మరియు వివిధ ఆర్గనైజేషన్ల నాయకులు కలిసి ప్రశ్నించడానికి వెళుతుంటే యావత్ తెలంగాణ నలుమూలల నిరుద్యోగులను వివిధ ఆర్గనైజేషన్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు నిరుద్యోగులు వివిధ ఆర్గనైజేషన్ నాయకులన్న ఎందుకు ఇంత భయం అని ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాము, బి ఆర్ ఎస్వి పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం, పసునూటి వెంకటేష్ కెన్ని, కొత్త గణపతి రెడ్డి, డివైఎఫ్ఐ జమ్మికుంట అధ్యక్షులు కరంకొండ శ్రావణ్ కుమార్ తదతరులు వున్నారు.

## చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించండి



**శంకరపట్నం,జూలై 05(మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
రోడ్డు విస్తరణలో భాగంగా పంచాయతీ సిబ్బంది వ్యాపారవర్తకులకు చిరు వ్యాపారులకు గతంలో నోటీసులు ఇచ్చారు. ఇట్టి చర్య వలన చిరు వ్యాపారాలు చేసుకుని జీవించే కుటుంబం పోషణ భారంగా మారుతుంది. రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది. రెక్కాడితే కానీ డొక్కాడని చిరు వ్యాపారులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తర్వాతనే ఈ విస్తరణ కార్యక్రమం చేయవలసిందిగా ఎంపీ ఓ బషీరోద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. భవిష్యత్తులో బైపాస్ రోడ్డు పడుతున్నందువలన ఇక్కడ ట్రాఫిక్ తగ్గే అవకాశం ఉందని ముందుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీధి స్తంభాలు గత ప్రభుత్వం నాటిన చెట్లు రోడ్డు పక్కనే ఉండడం వల్లన కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున ముందుగా వాటిని తొలగించి చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించిన తర్వాతే రోడ్డు విస్తరణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండలాధ్యక్షుడు బొంగోని అభిలాష్, వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు గజ్జెల హనుమంతు, నాయకులు గుర్రం శ్రీనివాస్, సురేష్, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా లక్ష్యం



**చందుర్తి మండల్, జూలై 05: (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
జడ్పీటీసీ నాగం మాట్లాడుతూ చందుర్తి మండల ప్రజలకు హృదయపూర్వక నమస్కారం ఈ 5 సంవత్సరాలు నాకు అన్ని విధాలుగా సహకరించి మీ కుటుంబంలో సభ్యునిగా ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు,చందుర్తి మండల ప్రజలకు, సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు, ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, మహిళా కాంగ్రెస్, పార్టీలకు అతీతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి,గ్రామస్థాయి అధికారులకు ,పాత్రికేయ మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు, 19 గ్రామాల ప్రజానీకం అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించిన ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తూ సదా మీ సేవలో అన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం మొక్కలు నాటిన బిజెపి



**జహీరాబాద్, జులై 5(మన వార్త ప్రతినిధి):** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం మొక్కలు నాటామని బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జహీరాబాద్ రూరల్ మండలంలోని హూతి బి 267 బూత్, గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, డాక్టర్ శామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం (వర్ధంతి) జూన్ 23 నుండి జులై 6 జయంతి వరకు ప్రతి బూతులో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో బాగంగా ప్రతి బూతులో కనీసం 10 ముక్కలతో, రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. "ఏక్ పేడ్ మాకే నామ్" పేరుతో ప్రతి కార్యకర్త ఒక చెట్టును నాటాలని, క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమాల స్ఫూర్తితో చెరువులు, ఇతర నీటి వనరులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్లాస్టిక్ కాలుష్య రహిత వాతావరణాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో హెూతి బి బూత్ అధ్యక్షులు తుల్జారాం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివాజీ పాటిల్, కిష్టన్న, సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, వివిధ మండలాల అధ్యక్షులు శ్రీకాంత్, బంటు విశ్వనాథ్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్వీ ఇంచార్జ్ రాకేష్



**జహీరాబాద్, జులై 5(మన వార్త ప్రతినిధి):** నిరుద్యోగుల హక్కుల ఉద్యమానికి మద్దతుగా వేలుతున్న విద్యార్థి నాయకుల అరెస్టులను బిఆర్ఎస్వీ జహీరాబాద్ ఇంచార్జీ రాకేష్ ఖండించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగ భృతి హామిని నిలబెట్టుకోవాలని, మెగా డిఎస్సీ తదితర డిమాండ్లను నెరవేర్చాలని నిరుద్యోగులు చేపట్టిన టిజిపిఎస్సీ కార్యాలయం ముట్టడికి వెల్తున్న బిఆర్ఎస్వీ నాయకులను రాత్రికి రాత్రే ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం అక్రమమన్నారు. గురువారం నాడు అర్ధరాత్రి బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్చార్జి రాకేష్ తో పాటు నాయకుడు ఫయాజ్ నీ అరెస్టు చేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్భంగా రాకేష్ మాట్లడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెసు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నేడు రాజభోగాలు అనుభవిస్తున్న సిఎం నిరుద్యోగులను విస్మరించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా నిరుద్యోగ జేఏసి తలపెట్టిన ముట్టడిని అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి పోలీసు అక్రమ అరెస్టులకు తెరలేపారని విమర్శించారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు న్యాయం చేయాలని, లేదంటే మండల, జిల్లా స్థాయిలో ఉ ద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మారుతి యాదవ్, పరశురామ్, రఘు, తదితరులు ఉన్నారు.

# రైలు ఎక్కుతుండగా పట్టుతప్పి ఫ్లాట్ ఫారం పై పడి వ్యక్తి మృతి..



**జమ్మికుంట, జూలై 05( మన వార్త ప్రతినిధి):**
రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు ఫ్లాట్ ఫారం పై పడి వ్యక్తి చెందిన సంఘటన జమ్మికుంట లో చోటుచేసుకుంది. జమ్మికుంట మండలం మాచనపెల్లి గ్రామానికీ చెందిన బండి శ్రీను (48) అనే వ్యక్తి జమ్మికుంట నుండి మంచిర్యాల కు తమ సోదరి ఇంటికి వెళ్తుండగా దానాపూర్ ఎస్స్ ప్రెష్ రైలు ఎక్కుతుండగా పట్టుతప్పి ఫ్లాట్ ఫారం పై పడ్డాడు. గమనించిన స్టేషన్ మాస్టర్ జమ్మికుంట 108 కు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న జమ్మికుంట108 అంబులెన్స్ సిబ్బంది వెళ్లి పరీక్షించారు. తలకు బలమైన గాయం అవడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. అక్కడే ఉన్న ఆర్ పి ఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ రైల్వే పోలీసులకు సమాచారం అందించి, మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య ఒక కుమారుడు కూతురు వున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లెట్స్ అందజేత



**గజ్వేల్ జులై 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
శ్రీమతి ఉజ్వల మొదని పుట్టినరోజు సందర్భంగా వినోద్ మొదని సహకారంతో లయన్స్ క్లబ్ గజ్వేల్ విస్డం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీపీ ఎస్ మైలారం పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి స్టీల్ ప్లేట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ అడిషనల్ సెక్రటరీ శ్రీ జి రాధాకృష్ణ సార్ గారు మరియు జోన్ చైర్ పర్సన్ పి శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ విస్డం ప్రెసిడెంట్ సుధాకర్, మరియు సెక్రటరీ బి కిషోర్ మరియు ట్రెజరర్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విస్డం డైరెక్టర్ డి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నాచారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న అయిత సత్యనారాయణ



**గజ్వేల్ జులై 5 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారిని దర్శించుకున్న కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని సకాలంలో వర్షాలు కురవవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు

# అహ్మదిపుర్ గ్రామంలో వన మహోత్సవం ప్రారంభం



**గజ్వేల్ జులై 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల అహ్మదిపుర్ గ్రామంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ ఈ సందర్భంగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో , ఫీల్డ్ అసిస్టెంట్ , సిఏలు, మహిళ సంఘాలు అంగన్వాడి టీచర్లు , తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఆరెస్ట్ నూ ఖండించిన భారత రాష్ట్రసమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్..



**వేములవాడ, జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ని అర్ధరాత్రి అరెస్టు చేసిన పోలీసులు. నేడు నిరుద్యోగుల మార్చ్ టీజీపీఎస్సీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున రాజన్న సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది గ్రూపు పోస్టులు సంఖ్య పెంచాలని గ్రూపు 1 మెయిన్స్ కు 1:100 శాతం పెంచాలని. జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని,మెగా డీఎస్సీ ఇవ్వాలని, జీవో 46 రద్దు చేయాలని, నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ యువత పోరుబాట పట్టింది దీనికిగాను భారత రాష్ట్ర సమితి మద్దతు తెలపడం జరిగింది. ఇందులో భాగంగానే నిరుద్యోగుల మార్చ్ కి వెళ్లకుండా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సిరిసిల్ల జిల్లా ముఖ్య నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టు చేయడం జరిగింది. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగులకు విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలపడం జరుగుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొంతులు చించుకున్న ప్రశ్నించే గొంతుకలు ఎక్కడికి వెళ్లారని భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు లు చేయడం హేయమైన చర్యగా భావించడం జరుగుతుందని.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..



**వేములవాడ, జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం , పరివార దేవతార్చన పూజ అర్చకులు వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సాయంకాలం సైతం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీకి ఆర్థిక సహాయాన్ని అందజేత



**మంచిర్యాల్ జులై 05 (మన వార్త ప్రతినిధి)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ తోట తిరుపతికి సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగులు ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగులు కలిసి ఏరియా సెక్యూరిటీ అధికారి రవి చేతుల మీదుగా శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోనీ మొదటి జోన్ లో నివాసముంటు సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ ఉండగా గత నెల ప్రమాదవశాత్తు వి టి సి ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో బైకు బైకు గుద్దుకొని తలకి బలంగా దెబ్బ తగలడం జరిగిందన్నారు.ఆపరేషన్ కి 10 లక్షల రూపాయలు అవుతాయని తెలుసుకున్న సింగరేణి అధికారులు తొటి ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గాడ్స్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరు కలిసి శుక్రవారం రోజు 104500 రూపాయలు వసూలు చేసి వారి కుటుంబానికి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లర్క్ శంకర్,సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్,జూనియర్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఫిట్ సెక్రటరీ లు సంజీవ్,రాజయ్య,సూపర్వైజర్ శ్రీకాంత్ ఎస్ అండ్ పిసి సిబ్బంది,ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చక మండల సమావేశ కార్యక్రమం



**చందుర్తి మండల్, జులై 05: (మన వార్త ప్రతినిధి ముఖేష్):**చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి దేవాలయం ఆవరణలో శుక్రవారం రోజున చందుర్తి రుద్రంగి మండలాల ధూప దీప అర్చక సంఘ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కందాలై వెంకటరమణ చారి అధ్యక్ష అనంతరం మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున మండలంలోని ఆయా గ్రామాల్లో మండల్ బాడీ మీటింగ్ ధూప దీప నైవేద్య సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ధూప దీప అర్చక సంఘ సభ్యులు గోపికృష్ణ శ్రావణ్ కుమార్ రాజేశం శ్రీకాంత్ రాములు ప్రవీణ్ జగన్ శర్మ శ్రీకాంత్ సత్యనారాయణ పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన క్లాసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా5 జులై (మనవార్త ప్రతినిధి సి హెచ్ వెంకటేశ్వర్లు)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ నూతన జాతీయ విద్యా విధానంపై ప్రీస్కూల్ కర్కులం పై అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన క్లాసులు జరిగాయి ఈ కార్యక్రమంలో సిడిపిఓ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు


## ప్రభుత్వ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్



**–అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్**

**గజ్వేల్ జులై 5(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ముందస్తు అరెస్టులు చేపిస్తున్న రాష్ట్రప్రభుత్వం సిగ్గుచేటు అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్, అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ ఆఫీసులో ముట్టడికి వెళ్ళనివ్వకుండా తెల్లవారుజామున యువమోర్చా నాయకులు ముందస్తు అరెస్టులు చేపిస్తున్న రాష్ట్రప్రభుత్వం సిగ్గుచేటు అన్నారు గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ముందస్తు అరెస్టులు చేసినవారిలో ప్రధాన కార్యదర్శులు మంద రాకేష్,సొక్కి నవీన్ కుమార్ కార్యదర్శులు సిద్దల చందు, రిప్పాల సతీష్,సోషల్ మీడియా కన్వీనర్ విష్ణు ప్రసాద్ లను అరెస్టు చేయడం జరిగింది మండల అధ్యక్షులు పంజాల అశోక్, ఉప అధ్యక్షులు బారు అరవింద్, వెంకట్ గౌడ్, భీమ్ కుమార్ మరియు తదితరులు ఖండించడం జరిగింది

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జెడ్పిటిసి నాగం కుమార్



**చందుర్తి మండల్, జులై 05 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలంలోని లింగంపేట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రోజున జడ్పిటిసి నాగం కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా పిల్లలతో అధ్యాపక బృందంతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరినట్లుగా రెండు అదనపు తరగతి గదులను మధ్యలోనే నిలిచిపోయిన కిచెన్ షడ్ నిర్మాణం అవసరమైన మౌలిక వసతుల కల్పనా అంశాలకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలని మండలంలోని విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన రెగ్యులర్ అయిన జేపీఎస్ లు..



**వేములవాడ, జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రెగ్యులర్ అయిన పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్ లు) కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిశారు. 13 మంది జేపీఎస్ లు విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా వారు రెగ్యులర్ కాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను డీపీఓ వీర బుచ్చయ్య తో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ 13 మందికి రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులను ఇచ్చారు. ఈ సందర్భంగా జేపీఎస్ లను కలెక్టర్ అభినందించారు. రెగ్యులర్ అయిన వారిలో లక్కిరెడ్డి సంపత్, హరిదాస్ నగర్ గ్రామం ,ఎల్లారెడ్డిపేట మండలం, గడ్డం దిలీప్ కుమార్ రెడ్డి, రుద్రారం ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములవాడ మండలం, జక్కని సుచిత, జై సేవాలాల్ ఊరు తండా కోనరావుపేట మండలం, జి లావణ్య అంకిరెడ్డి పల్లె గ్రామం తంగళ్ళపల్లి మండలం,తాళ్లపల్లి నీరజ పద్మనగర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం,ఆవారు నరేందర్ మల్యాల గ్రామం, చందుర్తి మండల,కొలుపుల రమ, నూకలమర్రి గ్రామం, వేములవాడ రూరల్ మండలం, దయాకర్ గోవర్ధనం గొల్లపల్లి గ్రామం, కోనరావుపేట మండలం, చిమ్మని సుస్మిత కోరుట్లపేట గ్రామం , ఎల్లారెడ్డిపేట మండలం,గాజుల భాగ్యలక్ష్మి కొత్తపేట్ గ్రామం బోయిన్పల్లి మండలం, ప్రవీణ్ కుమార్ గుర్రం, సిరికొండ గ్రామం ఇల్లంతకుంట మండలం, పురుషోత్తం గాజుల వీర్నపల్లి గ్రామం వీర్నపల్లి మండలం,బడుగు బాబు మానాల రుద్రంగి మండలం ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి..



**వేములవాడ, జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ శుక్రవారం రోజున తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పేట్రోలింగ్ లను పెంచాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించలని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్, సిబ్బంది అన్నారు.

## కేజీవీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**గంభీరావుపేట( మన వార్త) (ప్రతినిధి )**గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీవీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థులు రుచికరమైన భోజనం వడ్డించడం లేదని మెనూ ప్రకారం ఇవ్వాల్సిన నాన్ వెజ్ మరియు ఫ్రూట్స్ ఇవ్వడంలేదని ఉదయం మరియు సాయంత్రం ఇవ్వాల్సిన స్నాక్స్ క్రమంగా ఇవ్వడం లేదని కడుపునిండా భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జయమ్మ ఒక నియంతలాగా వ్యవహరిస్తూ విద్యార్థులను పరుష పదజాలంతో తిడుతూ తీవ్రంగా హింసిస్తుందని అదేవిధంగా విద్యార్థుల చేత పాఠశాలలోని పనులను చేయిస్తున్నారని విద్యార్థులకు వచ్చే కిట్లను కూడా ఇవ్వడం లేదని ఇలా అనేక రకాల సమస్యలను విద్యార్థులు హమీద్ దృష్టికి తీసుకురావడం జరిగింది విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న హమీద్ తీవ్రంగా స్పందించడం జరిగింది ప్రిన్సిపాల్ ను మరియు వాచ్మెన్ ను ప్రశ్నించగా వారు సమాధానం దాటవేశారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కు దూరంగా ఉటూ చదువుకోవడానికి వస్తే విద్యార్థులను కన్న పిల్లల్లాగా చూసుకోవాల్సిన ప్రిన్సిపాల్ మరియు వాచ్మెన్ జయమ్మ ఇలా వ్యవహరించడం తగదని విద్యార్థులకు కడుపునిండా భోజనం మెనూ లో తెలిపిన ప్రకారం ఉదయం మరియు సాయంత్రం స్నాక్స్ ఫ్రూట్స్ అందించాలని మందలించారు మరొకసారి ఇలానే వ్యవహరిస్తే పై అధికారులకు వీరి ప్రవర్తన పై ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఇప్పటికైనా మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపా గారి రాజు గౌడ్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గౌతమ్ గౌడ్ నాయకులు నందు చందు గాడ్ సాయి తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిలో కొనసాగుతున్న బొగ్గు బావుల వేలంపాట



**మంచిర్యాల్ జూలై 05 ( మన వార్త ప్రతినిధి)**
తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బావుల వేలం పాటల వ్యతిరేక ఉద్యమాలు కొనసాగుతున్నాయి. గత వారం రోజులుగా బెల్లంపల్లి రీజియన్ లోని బెల్లంపల్లి మందమర్రి శ్రీరాంపూర్ ఏరియాలలో అన్ని గనుల డిపార్ట్మెంట్ల వద్ద కార్మిక జేఏసీతో పాటు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు ధర్నాలు నిరసనలు చేస్తున్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణలోని నాలుగు బొగ్గు బ్లాక్ లను సింగరేణి సమస్త కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. హెచ్ఎంఎస్ ఐ ఎఫ్ టి యు ఏ ఐ ఎఫ్ టు యు తో పాటు ఇతర కార్మిక సంఘాలు జేఏసీగా కలిసి పోరాడుతున్నాయి. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతిపక్ష సంఘం ఐ ఎన్ టి యు సి సిఐటియు లు వేరువేరుగా పోరాటాలు చేస్తున్నారు. జీఎం కార్యాలయాలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తున్నారు. కేంద్రం బొగ్గు బావల వేలంపాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని సంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పోరాటాలకు కార్మిక వర్గం కూడా మద్దతునిస్తూ ఆందోళనలు తీవ్రతరం చేస్తున్నాయి. కార్మిక సంఘాలు ఎవరికి వారే కార్మికులలో మద్దతు కూడా కట్టుకోవడం కోసం వేరువేరుగా ధర్నాలు చేయడం మంచిది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సింగరేణి లోని అన్ని కార్మిక సంఘాలు ఐక్యవేదికగా ఏర్పాటు కేంద్రం తీసుకున్నటువంటి బొగ్గు గల వేలం పాటల వ్యతిరేక ఉద్యమాలు కొనసాగించాలని పరిశీలకులు కోరుతున్నారు. గోదావరిఖని రీజియన్ లో కూడా వేలం పాటల వ్యతిరేక పోరాటాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగరేణికే ఈ గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి సింగరేణికే గనులు కేటాయించాలని కోరారు. అంతేకాకుండా సింగరేణి స్థితిగతులను కూడా ప్రధానికి వివరించారు.

## ఆటలలో యువత ప్రతిభ కనబర్చాలి..

**–వొడితల ప్రణవ్...**




**జమ్మికుంట, జూలై 05( మన వార్త ప్రతినిధి)** క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక ఆరోగ్యం పెరుగుతుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నూకర్ పాయింట్ ను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైనటువంటి స్నూకర్ పాయింట్ క్రీడా గ్రామీణ ప్రాంతాలలో సైతం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చాలామంది యువకులు ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు.చదువుతోపాటు క్రీడా రంగంలో యువత రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోనగంటి మల్లయ్య, సుంకరి రమేష్, మొలుగూరి సదానందం, సతీష్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ బొంగోని వీరన్న, సలీం, పర్లపల్లి నాగరాజు, తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా విశ్వబ్రాహ్మణ మనుమయా సంఘం కమిటీ ఎన్నిక



**జూలై 5 (మన వార్త ప్రతినిధి )** నూతనంగా విశ్వబ్రాహ్మణ మనుమయా సంఘం అమావాస్య రోజున మనమయ సంఘం సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మిట్టపల్లి రాజయ్య ,ఉపాదక్షులు చేపూరిరి అంజయ్య చారి ,జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి ఆంజనేయులు, బి సంఘ సభ్యులు అందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది .పెద్దలు ముత్తయ్య గారి బాలకృష్ణయ్య చేపూరి ప్రభాకర్ జోగవారి లక్ష్మీనారాయణ సంఘ సభ్యులు అందరూ కలిసి , ఎన్నుకోవడం జరిగింది.

## పాపం పసిగుడ్డుకు పాముకాటు



**మంచిర్యాల్ జులై 05 ( మన వార్త ప్రతినిధి)** తొలిసూరి బిడ్డకోసం ఆ తల్లి ఎన్నో కళలు కన్నది. నవమాసాలు మోసింది పేగు బందాన్ని పంచుకొని పురుడు పోసుకున్న ఆ మగ బిడ్డను చూసి మురిసి పోయింది. పురిటి నొప్పుల భాదలు మరచి పోయింది. విధి వైఫ రీత్యం పాముకాటుకు గురై ఆ పసి గుడ్డు ప్రాణప్రాయ స్థితిలో విల విల లాడుతుంటే ఆ తల్లి రోదన అందరిని కంట తడి పెట్టిస్తుంది. మందమర్రి లోని గాంధీ నగర్ 18 వార్డు కు చెందిన మాల్యాల శ్రీనివాస్ సున్నాలు వేస్తు కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. తన కూతురు కీర్తి కి సంవత్సరం క్రితం వివాహం చేయగా తొలి కాన్పు కోసం పుట్టింటికి వచ్చింది. పండంటి మగ బిడ్డకు జన్మ నిచ్చింది.గురువారం రాత్రి సమయం లో ఆ బాబు నిద్రిస్తుండగా పాము కాటు వేయడం తో హుటా హుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా బాబు పరిస్థితి విషమించడం తో వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి విషమంగ ఉంది. నిరుపేద కుటుంబం కావడం తో ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురు చూస్తుంది.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నా బిడ్డను కాపాడాలని బాబు తల్లి కీర్తి వేడుకుంటుంది.

## రుద్రంగి మండలంలో ఓ మహిళ అదృశ్యం

**చందుర్తి మండల్, జులై 05 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** రుద్రంగి మండలంలో ఓ మహిళ అదృశ్యం కాగా మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్సైఅశోక్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బోదాసు లావణ్య (33) అనే మహిళ ఈనెల 3న రాత్రి 9 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆమె జాడ లభించలేదు. తండ్రి గొల్ల ఎర్ర నర్సయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## జిల్లా గణాంక దర్శన పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**వేములవాడ, జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ముఖ్య ప్రణాళిక శాఖ వారి చే తయారు చేసిన (జిల్లా గణాంక దర్శని) రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యాండ్ బుక్ అఫ్ స్టాటిస్టిక్స్- 2022-23' ను విడుదల చేసినారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రమును ప్రగతి ప్రథములో నడిపించుటకు గణాంకాలు అయువు పట్టు అని, ఈ సమాచారం అందరికి ఉపయుక్తముగా ఉంటుందని తెలుపుతూ గణాంక శాఖ జి ఎస్ డి పి మరియు తలసరి ఆదాయము లెక్కింపు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులన ప్రపంచానికి తెలుపుటలో తోడ్పడుతుందని తెలిపారు. ఈ గణాంక దర్శిని పుస్తకం ద్వారా గణాంకలు రూప కల్పన మరియు డాటా ఆధారంగా పలు నిర్ణయాలు తీసుకోవటం లో చాలా ఉపయోగకరంగా ఉంటుందని పలు అంశం పై డాటా సేకరణ మరియు విశ్లేషణ వలన జిల్లా అభివృద్ధి కి తోడ్పడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పూర్ణ చంద్ర రావు,చంద్రమౌళి,శ్యాంసుందర్, ఉప గణాంక అధికారులు, సీనియర్ సహాయకులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల్ జూలై 05 ( మన వార్త ప్రతినిధి)** శుక్రవారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చిర్రగుంట గ్రామంలో పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ, గారి అదేశాల మేరకు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు కళాప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై మరియు వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ వాటి గురించి షీ టీమ్ , డయాల్ 100 , అభయ యాప్, గురించి మరియు ఇతర రుగ్మతలపట్ల ఆట,పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించడమైనది.ఇట్టి కార్యక్రమం లో మందమరి ఎస్సై రాజశేఖర్, ఎఎస్ఐ మల్లేశం పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు 100 మంది హాజరైనారు.

## కోహ్లీ, రోహిత్ స్థానాలను.. భర్తీ చేసేది వీళ్లేనా?



**మన వార్త** ఇటీవల వెస్టిండీస్ యూఎస్ వేదికలుగా జరిగిన ప్రపంచ కప్ టోర్నీలో భారత జట్టు ఘనవిజయాన్ని అందుకుంది అన్న విషయం తెలిసిందే. మొదటి మ్యాచ్ నుంచి వరుస విజయాలు సాధిస్తూ దూసుకుపోయిన టీమ్ ఇండియా..ఫైనల్ వరకు ఒక్క ఓటమి లేకుండా జైత్రయాత్రను కొనసాగించింది. చివరికి ఫైనల్ పోరులో సౌత్ ఆఫ్రికా ను ఓడించి విశ్వవిజేతగా అవతరించింది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే టీం ఇండియా పై అందరూ ప్రశంసలు కురిపిస్తూ ఉన్నారు. ఇలా ఒక్క ఓటమి కూడా లేకుండా వరల్డ్ కప్ లో టైటిల్ బీజేపీగా నిలవడం ఇదే మొదటిసారి కావడంతో ప్రస్తుతం ప్రపంచ క్రికెట్లో టీమిండియా పేరు మారుమోగిపోతుంది అని చెప్పాలి.. అయితే 2007లో ధోని కెప్టెన్సీలో %%20వరల్డ్ కప్ గెలిచిన తర్వాత దాదాపు 17 ఏళ్ల విరామం తర్వాత టీమిండియా పొట్టి ఫార్మాట్లో ప్రపంచ కప్ ను ముద్దాడ గలిగింది అన్న విషయం తెలిసిందే. దీంతో భారత అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయ్ అన్న విషయం తెలిసిందే. అయితే ఇలా వరల్డ్ కప్ గెలిచిన శుభ సందర్భంలోనే టీమ్ ఇండియా ఫ్యాన్స్ అందరికీ కూడా అటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి సీనియర్ క్రికెటర్లు ఊహించని షాక్ ఇచ్చారు. ఏకంగా తమ అంతర్జాతీయ టి20 కెరియర్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే భారత జట్టులో ఈ ఇద్దరు సీనియర్ ప్లేయర్ల పాత్ర ఎంత కీలకమైనదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఇప్పుడు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో వీరి స్థానాలను భర్తీ చేయబోయే ఆటగాళ్లు ఎవరు అనే విషయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది.

## యస్.సి.వర్గీకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలి



**– మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 (మనవార్త ప్రతినిధి ఫాల్గుణ)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం,బస్ స్టాండ్ సెంటర్ లో ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుంచి గత మూడు దశాబ్దాలుగా పరిష్కారం కానీ యస్.సి.వర్గీకరణ సమస్యకు వెంటనే పరిష్కారం చేసి,మాదిగలకు జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరిగే విధంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులను కోరినారు.రేపు హైదారాబాద్ లో రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం కోసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల.రేవంత్ రెడ్డి, నారా.చంద్రబాబు నాయుడు జరుపు మీటింగ్ లో అతి పెద్ద సమస్య అయిన యస్.సి.వర్గీకరణను పరిష్కరించి,మాదిగలకు 12%రిజర్వేషన్ కల్పించే విధంగా కృషి చేయాలని ఇరువురు ముఖ్యమంత్రులను డిమాండ్ చేసినారు.ఒకరు యస్.సి.వర్గీకరణ చేసిన వ్యక్తిగా,ఇంకొకరు అనేక వేదికలలో యస్.సి.వర్గీకరణ సమస్య గురించి మాట్లాడిన వ్యక్తులు,యసి.సి.వర్గీకరణ చేస్తారని ఆశాబావం వ్యక్తం చేసినారు.ఇద్దరు ముఖ్యమంత్రులు సమస్యల పరిష్కారానికై ఒక వేదికగా కలవటం ఇది ఒక శుభ పరిణామం అని కొనియాడారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.ప్రవేట్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాశిమల్ల.రమేష్, మాదిగ జే.ఏ.సి.మాజీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల.రాజేష్,జిల్లా నాయకులు కె.నందు, ఎం.మధు,విజయ్ కుమార్,వెంగళరావు తదితరులు పాల్గొన్నారులి

## క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుని జీవితం కడతేర్చుకోవద్దు..



**–డాక్టర్ అంకం సుధాకర్..**

**జమ్మికుంట, జూలై 05( మన వార్త ప్రతినిధి):** క్షణికావేశానికి గురై ఆత్మహత్యలు చేసుకుని బంగారు భవిష్యత్తును కడ తీర్చుకుంటున్నారని హుజూరాబాద్, జమ్మికుంట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ తెలిపారు. తల్లిదండ్రులు మందలించారని పిల్లలు, కుటుంబాకలహాలతో భార్య భర్తలు, సెల్ ఫోన్ కొనివ్వలేదని, బైక్ కొనివ్వలేదని యువత, పరీక్షలలో ఫెయిల్ అయ్యారని విద్యార్థులు ఇటీవల కాలంలో చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుని తల్లీ తండ్రులకు కడుపు కోత మిగిచ్చుతున్నారు. కుటుంబికులను శోక సముద్రంలో ముంచుతున్నారు అని తెలిపారు.జీవితం అంటే రైలు ప్రయాణం లాంటిది,గమ్యం చేరుకునే సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ఎన్నో స్టేషన్లు వస్తూ వెళ్తుంటాయి. అలాగే మన జీవిత ప్రయాణంలో కడవరకు ఎన్నో అడ్డంకులు,అవరోధాలు, బాధలు,సంతోషాలు,ఇబ్బందులు వస్తూ వెళ్తుంటాయి.అంతేగానీ సంతోషం వచ్చినప్పుడు ఆనందపడి, కష్టం కలిగినప్పుడు భాద పడటం సహజం కాని క్షణికావేశానికి గురై ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.ఆత్మహత్యలు చేఽకునే సమయంలో తెచ్చుకునే ధైర్యాన్ని భవిష్యత్తుకు,చేయవలసిన పనులను,సాధించవలసిన లక్ష్యాల పైన పెట్టితే అనుకున్న ఆశయాలు

## కౌకూర్ భరత్ నగర్ లో నెలకొన్న మంచినీరు డ్రైనేజీ సమస్యలను పరిక్షరించాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 5 (మన వార్త ప్రతినిధి: అంతోని)** మల్కాజిగిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్లోని కౌకూర్ భరత్ నగర్ బాంబే హౌసెస్ నీటి సమస్యపై మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలనీలలో సమస్యలకు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. రాజీవ్ గృహకల్ప లో మంచి నీళ్లు డ్రైనేజీ రోడ్డు కరెంటు మరియు వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి డ్రైనేజీ సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.వెంటనే పైపుల నిర్మాణం పూర్తి చేసి మంచినీటి సరఫరాను ప్రారంభించాలని అన్నారు. తాను రాజకీయాల కోసం మాట్లాడటం లేదని కేవలం ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే మాట్లాడుతున్నానని అన్నారు. అధికారులు స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే సంబంధిత కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు టిఆర్ఎస్ నాయకులు డోలీ రమేష్. శోభన్. ఢిల్లీ పరమేష్. వెంకటేష్. లక్ష్మణ్ యాదవ్.సందీప్ సతీష్.జావిద్.అప్సల్ కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.



## కన్నీటి పర్యంతమైన టీమిండియా కెప్టెన్



**మన వార్త** టి20 వరల్డ్ కప్ గెలిచిన అనంతరం బీసీసీఐ నిర్వహించిన సన్మాన వేడుకకు గురువారం భారత క్రికెటర్లు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి ప్రత్యేకమైన విమానంలో గురువారం సాయంత్రం ముంబై చేరుకున్న ఆటగాళ్లకు ఘన స్వాగతం లభించింది.. ముంబై నగరం మొత్తం అభిమానులతో జనసంద్రంగా మారింది. ఓపెన్ టాప్ బస్సులో ఆటగాళ్లు అభివాదం చేస్తుండగా.. అభిమానులు మైమరిచిపోయారు. టీమిండియా టీమిండియా అంటూ నినాదాలు చేశారు. ఈ దృశ్యాలను బీసీసీఐ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఇక గురువారం రాత్రి జరిగిన సన్మాన కార్యక్రమంలో టీమిండియా ఆటగాళ్లు పాల్గొన్నారు. టీమిండియా ఆటగాళ్లు స్టేడియంలోని డ్రెస్సింగ్ రూమ్ నుంచి మైదానంలోకి వస్తుండగా అభిమానులు పులకరించిపోయారు. ముఖ్యంగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఘన స్వాగతం పలికారు. రోహిత్ రోహిత్ అంటూ టీమిండియా కెప్టెన్ నామస్మరణ చేశారు. ఇది చూసేందుకు బాహుబలి -1 సినిమాను గుర్తు చేసింది.. తనను ఇంతగా అభిమానిస్తున్న అభిమానులను చూసి రోహిత్ ఉద్వేగానికి గురయ్యాడు. కన్నీటి పర్యంతమవుతూ ట్రోఫీని ప్రదర్శించాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లతో కలిసి మైదానంలో ప్రదర్శన నిర్వహించాడు. జాతీయ జెండాను భుజాలపై మోస్తూ ఆకట్టుకున్నాడు.. ఈ దృశ్యాలను చూస్తూ అభిమానులు మై మరిచిపోయారు.